నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
# నిజామాబాద్
సోమవారం 20 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 20, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12

**ఒకనాడు కరెంట్** కోతలతో అల్లాడిపోయిన రైతులు ఇప్పుడు హాయిగా బతుకుతున్నారు. 24 గంటల ఉచిత విద్యుత్‌తో దర్జాగా పంటలు పండించుకుంటున్నారు. ప్రశాంతంగా సాగిపోతున్న రైతుల జీవితాల్లో కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు గుబులు రేపుతున్నాయి. మూడు గంటల కరెంట్ చాలని, 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో తాము అనుభవించిన విద్యుత్ కష్టాలను తలచుకొని కర్షకులు అల్లాడి పోతున్నారు. 24 గంటల కరెంట్ వృథా అంటున్న హస్తం పార్టీకి ఓటేస్తే మళ్లీ కటిక చీకట్లు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలన్న రేవంత్ వ్యాఖ్యలపై విద్యుత్ నిపుణులు తూర్పారబడుతున్నారు. అలా చేస్తే కరెంట్ సరఫరా వ్యవస్థ సర్వనాశనం అవుతుందని హెచ్చరిస్తున్నారు. ఇప్పుడున్న మోటర్లు తీసి కొత్తవి పెడితే లక్షల్లో ఖర్చు వస్తుందని, అది ఎవరు భరిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. కరెంట్ కష్టాలను తీర్చిన కేసీఆర్ వెంటే తామంతా నడుస్తామని, రైతుల నేస్తమైన కారు గుర్తుకే ఓటేసి గెలిపిస్తామని అన్నదాతలు చెబుతున్నారు.

– బోధన్, నవంబర్ 19

- మూడు గంటల కరెంట్.. 10 హెచ్‌పీ మోటర్లు..
- ఎద్దు, ఎవుసం తెల్వని రేవంత్ పిచ్చి కూతలు
- 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే 54 వేల ట్రాన్స్‌ఫార్మర్లు అవసరం
- పీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై మండిపడుతున్న రైతులు
- నాటి విద్యుత్ కోతలను గుర్తు చేసుకుంటున్న అన్నదాతలు
- హస్తానికి ఓటేస్తే మళ్లీ 'కట్'కటాలు తప్పవని గుబులు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే



-వివరాలు 11లో..

# బీసీలకు న్యాయం చేస్తోంది బీఆర్ఎస్సే..



- అన్నం పెడుతున్న వారికి అండగా నిలుస్తాం
- మున్నూరు కాపులకు 10 సీట్లు ఇచ్చింది కేసీఆరే..
- నమస్తే తెలంగాణతో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్

**బీసీలకు రాజకీయంగా** అవకాశాలు కల్పించడంలో బీఆర్ఎస్ ముందువరుసలో ఉన్నది. బీసీల్లో 18 నుంచి 22శాతం ఉన్న మున్నూరుకాపులకు సీఎం కేసీఆర్ రాజకీయంగా పెద్దపీట వేస్తున్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో బీసీలకు న్యాయం చేస్తున్నది బీఆర్ఎస్ పార్టీనే అని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ తెలిపారు. మున్నూరుకాపుల అభివృద్ధికి నడుం బిగించిన కేసీఆర్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఇటీవల నిజామాబాద్ పర్యటనకు వచ్చిన ఆయన 'నమస్తే తెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

వివరాలు 12లో

– కమ్మర్‌పల్లి, నవంబర్ 19



చికిత్స పొందుతున్న హైమద్



## 10 హెచ్‌పీ మోటరు వెట్టుడంటే ఉట్టిగయితా..

రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంట్ దేనికి సరిపోతది. 10 హెచ్‌పీ మోటరుగిన పెడితే .. నీళ్లు లేకపోతే అది మూలకు వద్దది. అందరూ ఒక్కమారు 10 హెచ్‌పీ మోటర్లు చాలు జేస్తే దెబ్బకు ట్రాన్స్‌ఫారం కాలిపోతదని రేవంత్‌రెడ్డికి తెల్వదా..? మళ్లా ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరు కోసం ఉరుకువడుతది. 1000 మీటర్లకు నీళ్లు వడ్డ బోరుకే 10 హెచ్‌పీ మోటరు పెట్టాల. గిప్పుడు 100 మీటర్లకే మస్తుగ నీళ్లు ఉన్నయ్. 10 హెచ్‌పీ మోటరు పెట్టాల్నంటే మస్తు పైసల్ అయితాయి. కేసీఆర్ పాలనల అన్ని తీర్ల మంచి సౌలత్ ఉన్నది. మాకు మూడు గంటల కరెంట్ అద్దు.. ఆ కాంగ్రెస్ అద్దు, మాకు మంచిగ కరెంట్ ఇస్తున్న కేసీఆర్ సర్కారే కావాలా..

– ఎంబరి నరేశ్, రైతు, జలాల్‌పూర్

# హస్తం.. హత్యారాజకీయం

- గండివేట్ కత్తిపోట్ల ఘటనతో తేటతెల్లం
- రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం
- శ్రేణులను దాడులకు ఉసిగొల్పుతోన్న వైనం
- వివాదాస్పద వ్యాఖ్యలు చేసి రెచ్చగొడుతున్న కాంగ్రెస్ నేతలు

**ఓటమి తప్పదన్న** నిరాశలో కూరుకుపోయిన హస్తం పార్టీ దారుణాలకు ఒడిగడుతున్నది. ఆ పార్టీ హత్యారాజకీయాలకు ప్రేరేపిస్తున్నది. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో కార్యకర్తల ద్వారా ప్రత్యర్థులపై దాడులకు కాంగ్రెస్ పార్టీ ఉసిగొల్పుతున్నది. గండివేట్‌లో జరిగిన కత్తిపోట్ల ఘటనే ఇందుకు నిదర్శనం. ఏకంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడే కత్తితో వీరంగం సృష్టించి ముగ్గురిపై దాడిచేయడం ఆ పార్టీ వైఖరిని తేటతెల్లం చేస్తున్నది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హస్తం పార్టీ ఆగడాలను చూసి జనం భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి వారికి అవకాశమిస్తే అరాచకాలు శృతి మించడం ఖాయమని కలవరపడుతున్నారు.

– నిజామాబాద్, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

వివరాలు 12లో

## క్రికెట్ ఫీవర్..

వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో కోలాహలం నెలకొంది. మధ్యాహ్నం నుంచే ప్రజలంతా టీవీలకే అతుక్కుపోయారు. బాన్సువాడలో జరిగిన ఓ పెళ్లి వేడుకలో అతిథుల కోసం భారీ స్క్రీన్ ఏర్పాటుచేశారు.

